సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
అన్నమయ్య
మంగళవారం 8 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# బ్రహ్మోత్సవాల పనుల పరిశీలనకు కదలివచ్చిన రాష్ట్ర మంత్రులు

-మంత్రులకు గజమాలతో ఆహ్వానం పలికిన చమర్తి. జగన్మోహన్ రాజు

-11వ తేదీ లోపల భక్తుల మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేయాలి

-ఆలయ లాంచనాలతో మంత్రులకు స్వాగతం పలికిన టీటీడీ అధికారులు

-సీతారామ కళ్యాణం ఉత్సవానికి ముఖ్యమంత్రి దంపతులు హాజరు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:**ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ వారి ఆధ్వ ర్యంలో అర్చకులు పండితులు ఆడంబరంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో 11వ తేదీ సాయంత్రం సీతారామ కళ్యాణోత్సవంనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో నిర్వహించే ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం సోమవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం .రామనారాయణ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి, జౌలి చేనేత శాఖ కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సబితా, ఎమ్మెల్సీ బీద .రవిచంద్ర, పట్టపద్దుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఒంటిమిట్ట రామాలయానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు మంత్రులకు గజమాలలతో ఆహ్వానం పలకడం జరిగింది. ఆలయ మర్యాదలతో వేద పండితులు మంత్రులకు లాంచన ప్రాయంగా ఆహ్వానం పలికారు. ఆలయ మిగతా 3లో

# దళితులకు న్యాయం చేయండి

-మా భూములపై దౌర్జన్యాలు ఆపండి,,,

-దళితుల భూములపై కన్నేసినవారిపై చర్యలు తీసుకోండి,,,

-ఓబులవారిపల్లి తహసిల్దార్‌కు వినతి పత్రం అందించిన దళితులు,,



**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్:** దళితుల భూములను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఓబులవారిపల్లి తాహసిల్దార్ శ్రీధర్ రావు ను చిన్నంపల్లి పంచాయతీకి చెందిన దళితులు వేడుకున్నారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో వారు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులమైన మాకు 25 ఏళ్ల క్రితమే పట్టాలిచ్చారనీ, అప్పట్లో కొండ ప్రాంతం కావడంతో చదును చేసే స్తోమత లేక ఇబ్బందులు పడ్డామని, ప్రస్తుతం చదును చేసుకొని సాగు చేసేందుకు తమ భూమిలో తమ వెళ్తుంటే కొందరు వచ్చి తమకు ఆ భూముల్లో ఆన్లైన్ తమ మిగతా 2లో

# ఎవరి భూములు వారికి

# అప్పజెప్పండి

- రెండు నెలల్లో అలా చేయకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధంగా ఉండండి
- ఏపీఐఐసీ భూబాగోతంపై జోనల్ మేనేజరుకు లీగల్ నోటీసు పంపిన జర్నలిస్టు



Sri K.VijayaBhaskar Reddy BSC, LLB, Advocate,
Pandikunta Post and Village, GaliveeduMandal,
Annamayya Dist. Pincode : 516267

Date: 29-03-2025

To
K. SrinivasaMurthy
Zonal Manager,APIIC, Kadapa.
Pin: 516 004

Sir,

Under the instructions of my client AkepatiSivasankar Reddy, D.no.3-22, Agraharam Village and Post, SimhadripuramMandal, Kadapa District, Pin:516454, I issue you the following legal notice. Though no industrial park is in existence at Boyinapalli, Mannur revenue Village, Rajampetamandal, Annamayya District, you helped encroachers illegally encroach Government and private lands using APIIC Zonal office, Kadapa. You abused your official position as APIIC Zonal manager, Kadapa, colluded with encroachers and the caused them unlawful gain by sending report to the then district collector Annamayya, P.S.Gireesha, to delete government and private lands situated in survey numbers 47, 52, 53, 54 of Mannnuru Revenue Village and survey number 1076 of Thallapaka Revenue village (34.46 Acres) in total) of Rajampetamandal from prohibited list (22A) in favour of encroachers without alienation orders from the Government in favor of APIIC. Your unlawful activities coupled with corruption resulted in heavy loss to the public property. You acted as extra constitutional authority to give unlimited power to law breakers and encourage their anti social activities there by totally paralyzing the entire administration of government in the district.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

"బోయినపల్లిలో బోగస్ లేఔట్' శీర్షికన గత ఏడాది అక్టోబరు 14వ తేదీన నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన సంచలనా త్మకమైన కథనం ఏపీఐఐసీలో ఎప్పటికప్పుడు అలజడి సృష్టి స్తూనే ఉంది. ఆరు నెలలుగా ఎవరోకరు కథనాలు రాయడ మో, ఫిర్యాదులు చేయడమో చేస్తూనే ఉన్నారు. అయితే ఈ అక్రమాలపై ఎవరెంత పోరాడినా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కబ్జాదారులతో కలిసి అత్యంత సమర్థవంతంగా ఆ తప్పుల్ని కప్పిపుచ్చి రచ్చ గెలుస్తూనే



వస్తున్నారు. కానీ ఇకపై ఆ పరిస్థితులు కానరావడం లేదు. ఎందుకంటే ఈ విష యం వార్తా కథనాలు, కంప్లయింట్లస్థాయి దాటి లీగల్‌నోటీసుల కాడికి పోయింది. లీగల్ నోటీసులు పంపడమంటే ఎవరికైతే నోటీసులు పంపుతారో వాళ్లను ఆ నేరానికి పూర్తిస్థాయిలో బాధ్యులను చేసినట్లు లెక్క. అప్పుడు తాము మిగతా 2లో

# మంత్రులకు ఘన స్వాగతం పలికిన చమర్తి

-అధికారులతో బ్రహ్మోత్సవాలపై సమీక్ష

-కళ్యాణ వేదిక పరిశీలన

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్టకు విచ్చేసిన మంత్రులకు రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలి కారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి, రవాణాశాఖ యువజన క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, బీసీ జౌళి చేనేత శాఖ కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డితో పాటు ఒంటిమిట్ట పర్యటనకు విచ్చేసిన పలువురు నాయకులకు మిగతా 2లో





# వేణుగాన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కోదండ రామస్వామి





2లో











# బ్రహ్మోత్సవాల పనుల పరిశీలనకు కదలివచ్చిన రాష్ట్ర మంత్రులు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రదక్షిణ గావిస్తూ అంతరాయం లోకి తీసుకెళ్లారు. వారి వారి గోత్రనామాలతో కోదండరామ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ గావించారు. స్వామివారి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం టిటిడి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం గుత్తేదారులు ఆలయంలో నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు అనది కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కళ్యాణ వేదిక వద్దకు మంత్రులు చేరుకొని వేదిక వద్ద ప్రాంగణంలో చేపడుతున్న పనులను పరిశీలించి 9వ తేదీ నాటికి పనులన్నీ పూర్తి చేయాల్సిందిగా ఆజ్ఞాపించారు. మాస్టర్ ప్లాన్ ను పరిశీలించారు. కళ్యాణ వేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ 11వ తేదీ సాయంత్రం టీటీడీ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు వస్తున్నారని కావున పనులన్నీ సకాలంలో పూర్తి చేసి సీతారామ పరిగణయాన్ని దిగ్విజయం చేయాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు, వీఐపీలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పొరపాటు ఉండకూడదన్నారు. కనివిని ఎరుగని రీతిలో భక్తులకందరికీ గుర్తిండి పోయే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క భక్తుడు కల్యాణ వైభవాన్ని కనులారా తిలకించే విధంగా సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం అధికార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన సీతారామ కళ్యాణం టిటిడి ఆధ్వర్యంలో అత్యంత కోలాహలంగా నిర్వహించడం జరుగుతుందని కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు వస్తున్నారన్నారు. 9వ తేదీ నాటికి చేయాల్సిన పనులన్నీ సక్రమంగా గుత్తేదారులతో చేయించాలని అధికారులను ఆదేశించాడు. కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి లోటుపాటు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా స్థాయి అధికారులు టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఆలయాల్లో ఆగమ శాస్త్ర ప్రకారం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరుగుతుందన్నారు. ప్రతిరోజు ప్రతి ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలు జరుగుతున్నాయన్నారు. 12 క్యాటగిరీలకు చెందిన 121 గాలరీలలో కూర్చునే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్నప్రసాదాలు అందించడం జరుగుతుందన్నారు. భక్తుల భద్రత కోసం 150 సీసీ కెమెరాలు, నిఘా డ్రోన్ కెమెరాలు అమర్చడం జరుగుతుందన్నారు. కడప రాజంపేట నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్ ప్రదేశాలు, ఇతర జిల్లాల నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలను అధికారులు కనుగొని ఇప్పటినుంచి ఏర్పాటు చేయాలన్నారు. ఒకవేళ కళ్యాణ వేదికకు పార్కింగ్ ప్రదేశాలు దూరంగా ఉంటే భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయిలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు



తెలియజేశాడు. అనంతరం మంత్రి సబిత మాట్లాడుతూ సీతారామ కళ్యాణోత్సవానికి మంత్రులు, అత్యంత ప్రముఖులు రావొచ్చేనే అంచనాతో కళ్యాణ వేదిక వద్ద పరిసర ప్రాంతంలో ఒక పద్ధతి ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నత స్థాయి అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్ల వద్ద భక్తుల తొక్కిసలాటకు తావు లేకుండా పోలీస్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ముత్యాల తలంబ్రాల అన్నప్రసాదాల కౌంటర్ల వద్ద భద్రత బలగాలను ముమ్మరం చేయాలన్నారు. ప్రతి ఒక్క భక్తునికి మంచినీరు మజ్జిగ అన్న ప్రసాదము కొరత లేకుండా అధికారులు చూడాలన్నారు. కళ్యాణ వేదికను సుందరయమానంగా తీర్చిదిద్ది భక్తులకు ఆధ్యాత్మికతను పెంపొందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్ మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆజ్ఞాపించాడు. భద్రత ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, అన్న ప్రసాదాల త్రాగునీరు వితరణ, బార్కెట్లు, నిరంతరాయ విద్యుత్, విద్యుత్ దీపాలంకరణలు, ట్రాఫిక్ కంట్రోల్, బస్సు రవాణా, విచారణ కేంద్రాలు, సీసీ కెమెరాలు, 108 అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, మెడికల్ క్యాంపులు, మందుల పంపిణీ మొదలైన మౌలిక అంశాలన్నీ సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ విజిలెన్స్ ఎస్పి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, పోలీస్ వ్యవస్థ సమిష్టిగా కృషిచేసి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. గ్యాలరీలలో కూర్చునే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ గ్యాలరీల వద్ద పోలీసులను భద్రతగా నియమిస్తామన్నారు. గతంలో కలిగిన అనుభవాలను గుర్తుపెట్టుకుని ఎక్కడ



కూడా చిన్న పొరపాటు లేకుండా ఏ విషయంలోను రాజీ పడకుండా అత్యంత పటిష్టంగా ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. వాహనా ద్వారా వచ్చే భక్తులకు వాహన ప్రదేశాలను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం టిటిడి జెఈఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ టీటీడీలోని అన్ని విభాగాలు జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో సమిష్టి కృషి చేసి సీతారామ కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాలరీల వద్ద సౌకర్యాలు కలిగించేందుకు సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడ ఎటువంటి పొరపాటు లేకుండా కార్యాచరణ చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య, ఆలయ డిప్యూటీ కూడా నటేష్ బాబు, ఆనంద్ నాయక్, కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డీఎంహెచ్వో నాగరాజు, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటలో పల్లా శ్రీనివాస్ రావుకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేటలో తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. సోమవారం రాత్రి కడప పర్యటన ముగించుకొని రోడ్డు మార్గం గుండా తిరుపతికి వెళుతున్న సందర్భంగా రాజంపేటలోని ఎన్టీఆర్ కూడలి నందు కొంతసేపు తెలుగు తమ్ముళ్లతో రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చటించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు పూలమాలతో ఆయనను ఘనంగా సత్కరించి, రాజంపేట తెలుగు తమ్ములను పరిచయం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుని హొదాలో రాజంపేటకు వచ్చిన పల్లా శ్రీనివాస రావుకు ఘన స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కార్యకర్తలకు అండదండ అందిస్తూ రాజంపేటలో తెలుగుదేశం జెండాను ఎగరవేసి టిడిపికి రాజంపేటను బహుమతిగా అందజేస్తామని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. రాజంపేట తెలుగు తమ్ముళు ఇచ్చిన ఆదరణకు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. రాజంపేటకు అన్ని విధాల అండగా ఉంటామని, కార్యకర్తలకు జగన్ మోహన్ రాజు తోడుంటారని , అందరూ కలిసికట్టుగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేసేలా కృషి చేయాలని ఆయన సూచించారు.



# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమా మృతి చెందడం చాలా బాధాకరం

## రమాదేవి మృతదేహాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పీలేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మృతి చెందడం చాలా బాధాకరమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రమా మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుండగా సంబేపల్లి మండలం, ఎర్రగుంట్ల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చందనం చాలా బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి కోరారు. అనంతరంగాయ పడినవారినిమంత్రిపరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డిఓ శ్రీనివాస్, తహసిల్దార్ నరసింహ కుమార్ పాల్గొన్నారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రగాఢ సంతాపం : అన్నమయ్య జిల్లాలో సంబేపల్లిలోని యర్రగుంట్ల వద్ద రోడ్డు ప్రమాదంలో హంద్రీనీవా సృజన స్రవంతి కాలువ పీలేరు యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ మరణించడం అత్యంత దురదృష్టకరమని అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకోవటం బాధాకరమన్నారు. డిప్యూటీ కలెక్టర్ రమ ఆకస్మిక మరణంపై వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.



# ఆకేపాటిని కలిసిన నూతన కమిటీ అధ్యక్షులు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీరాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేటశాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సహకారంతో అను బంధ విభాగ కమి టీలు జిల్లా పార్టీ కమిటీల లో మరి నియోజ వర్గం పార్టీ కమిటిలలో పదవులు పొందిన వారు ఎమ్మెల్యే ని కలిసి మర్యాదపూర్వకంగాసన్మానించడం జరిగింది. వారినిపదవికినియమించినవైఎస్‌జగ న్మోహ న్‌రెడ్డికి రాజంపేట శాసన సభ్యులు అమర్ నాథ్‌రెడ్డికికృతజ్ఞతలుతెలిపారు. కష్ట సుఖాల లో పార్టీకు తోడుం టామని తెలియజేశారు. పదవులు పొందిన వారి వివరాలు : సుండుపల్లి అన్నమయ్య ఉపాధ్యక్షురాలు అజంతమ్మ , సుండుపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ బాబు రెడ్డి, ఎస్సీ సెల్ సుండుపల్లి చంద్రనాయక్,మహిళా అధ్యక్షురాలు రెడ్డమ్మ , ప్రచార కార్యదర్శిగా లక్ష్మీనారా యణ రెడ్డి, డాక్టర్‌శివప్రసాద్‌రెడ్డి,మోహన్ రెడ్డి, రాజం పేట నియోజవర్గంరాజంపేట వైఎస్ఆర్సీపీ మండల కార్యదర్శి బుర్రు సురేందర్ యాదవ్, రాజంపేట వాలంటరీ వింగ్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బుర్రు శివ యాదవ్ రాజంపేట పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కృష్ణారావు ,రాజంపేట పట్టణ వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు సుజాతమ్మ , రాజంపేట పట్టణ అంగన్వాడి అధ్యక్షురాలు మురియా టీల్ షేబ ఈస్టర్ , తదితరులు పాల్గొన్నారు. వచ్చినవారికి ఆయనే స్వయంగా అల్పాహారం అందజేయడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న ఎస్సై నరసింహుడు..



**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలంలోని గాలేటివారిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో సత్య సాయి జిల్లా, రాప్తాడు మండలం, బండమీదపల్లెకు చెందిన దాసరి రామాంజనేయులు (45) తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన స్థలానికి ఎస్సై నరసింహుడు చేరుకొని సమయానికి 108 వాహనం రాకపోవడంతో గాయపడ్డ వారిని ఎస్సై తన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి మానవత్వం చాటుకున్నాడు. ప్రథమ చికిత్స అనం తరం 108 వాహనంలో బాధితులను మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సరైన సమయానికి స్పందించిన ఎస్ఐకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి : పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేటలోని వైబియన్ పల్లి 176వ పోలింగ్ బూత్ పరిధిలో 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేడు నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జండా దిమ్మెను వైబియన్ పల్లి బూత్ అధ్యక్షులు మలిరెడ్డి సురేష్ నాయుడు వేణుగోపాల్ పోతు కుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపి అవతరించిందని 1980 ఏప్రిల్ ఆరో తేదీన బిజెపి అవర్భవించి గతంలో రెండు పార్లమెంటు స్థానాలు నుండి నేడు కంటిన్యూగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలో 15 రాష్ట్రాల్లో సొంతంగా ఆరు రాష్ట్రాల్లో మిత్ర పక్షాలతో కలిసి మొత్తం దేశంలో 20 యొక్క రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని దీనికోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగ ఫలితమే నేడు ఇంత పెద్ద పార్టీగా అవతరించిందని ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు అని వారు తెలిపారు పార్టీ మూల సిద్ధాంతం అంత్యోదయ స్ఫూర్తితో నేషన్ ఫస్ట్ పార్టీ నెక్స్ట్ సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో పార్టీ ముందుకెళుతున్నదని రాబోవు రోజుల్లో ఇంకా పటిష్టమైన కార్యకర్తల జట్టుతో ముందుకు వెళ్లాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ అధ్యక్షులు వివిరమణ పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ మరియు జీకే నాగరాజుబిజెపిఎస్సీమోర్చారాష్ట్రకార్యవర్గసభ్యులు గాదెల శ్రీనివాసులు మాజీమండల అధ్యక్షురాలు శ్రీమతి దాసరాజు ప్రభావతి బిజెపి పట్టణ కార్యదర్శిగిరీష్‌బిజెపిపార్లమెంట్‌నాయకులుతోటనగేష్‌బిజెపి మాజీఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం బిజెపి మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యంనాయుడుబిజెపిపట్టణ ఉపాధ్యక్షులు రమ ణారెడ్డిబిజెపి స్థానిక నాయకులు మలిరెడ్డి సురేష్ నాయుడు ముళ్లగురి వేణుగోపాల్ నాయుడు పోతుకుంట నాగేశ్వరరావు నాయుడు పాల్గొన్నారు.

# నూతన ఈయన్‌టి క్లినిక్‌ను ప్రారంభించిన యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం, మెయిన్ రోడ్డు, హెచ్డిఎఫ్సి బ్యాంక్ పక్కన సోమవారం డాక్టర్ అమృత ప్రియా నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఎన్ టి క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు మరియు మన్నూరు అర్బన్ సీఐ కులాయప్ప పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున ఈ క్లీనిక్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామ రాజు,మాజీ సర్పంచ్ సమ్మెటశివప్రసాద్,పెడకాలసుధాకర్, కోలాటంహరికృష్ణ ,ఆకులచలపతి , గాజుల మల్లి కార్జున, పత్తి నారాయణ, నారదాసు రామ చంద్ర,వెంక టేశ్వరరావు ,కుమార్ రాజు, శివశంకర్‌రాజుతదితరులు పాల్గొన్నారు.



# స్టాక్ పాయింట్ ఇన్ పరిశీలించిన జిల్లా పరిశీలికుడు పెంచలయ్య

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** సోమవారం ఎంఈఓ, ఇద్దరు ఆఫీస్ సిబ్బంది ఆదర్శ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, దుస్తులు, బెల్ట్, నిలువ చేసేందుకు గదులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్టాక్ పాయింట్ పకడ్బందీగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. సోమవారం రైల్వేకోడూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, పెనగలూరు, చిట్వేలి స్టాక్ పాయింట్లను వారు పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 చక్రధర రాజు, ఎం యు 2 నాగ తిరుమలరావు, కరుణాకర్ ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 42వ వార్షికోత్సవానికి హాజరైన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** బుడుగుంటపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ 42 వ వార్షికోత్సవానికి హాజరైన టీడీపీ పార్టీ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ,ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో చదువుకున్న ప్రతి యువతీ, యువకుడికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేస్తుందని కడప అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు.ఏప్రిల్ 7, సోమవారం నాడు రైల్వే కోడూరు మండలం, బుడు గుంటపల్లి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ అధ్యాపకుల ఆహ్వానం మేరకు 42 వ వార్షికోత్సవ కార్యక్రమానికి లిముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం ఇరువురు నేతలకు ఘన స్వాగతం పలికారు. ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ మాట్లాడుతూ .ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్థాపించి 42 ఏళ్లు అయిన సందర్భంగా యాజమాన్యానికి, విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు ఈ నెల 15వ తేదీలోగా కాలేజీ విద్యార్థినుల కోసం ఒక ఎలక్ట్రికల్ వెహికిల్ అంద జేస్తామని, ఆ తర్వాత మరొక వెహికిల్ కూడా అంద జేస్తామని, ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి ఏం అవసరం వచ్చినా..అండగా ఉంటామని తెలియజేసారు. బుడుగుంటపల్లి ఆవరణం నందు త్వరలోనే 6 లేన్ రహదారితో మహర్దశ రానుందని తెలిపారు. అలాగే యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా..క్రమ శిక్షణ పాటిస్తూ,ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని పట్టుదల, ఏకాగ్రతతో మంచిగా చదువుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని





పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి చదువుకున్న యువతీ, యువకుడికి ఉన్నత విద్యలు చదువుకోవడానికి కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, కూటమి ప్రభుత్వం కట్టుబడిఉందనితెలిపారు,అనంతరంస్పోర్ట్స్‌లో గెలుపొందినవిద్యార్థులకుకప్పులుఅందజేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి ప్రతి ఒక్క అధికారి భాధ్యత

## ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి

**నందలూరు మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధి ప్రతి ఒక్క అధికారి భాధ్యత అని మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం నకు ముఖ్య అతిథి గా ఆయన పాల్గొన్నారు. ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు తమ శాఖల పరంగా మండలంలో ప్రతి పంచాయతీలు అభివృద్ధి చేయాలని తాను ఈ అభివృద్ధిలో పాలు పంచుకుంటానని అన్నారు. సమావేశానికి హాజరైన ఆయా శాఖల పనితీరు గురించి క్లుప్తంగా తెలుసుకుంటూ వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా వైద్యం విద్య శాఖలో గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ శరత్ కుమల్ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పంచాయతీలలో ఉన్న ఏఎన్ఎంలు అంటు వ్యాధులపై సర్వే చేస్తున్నారని అలాగే ప్రస్తుతం ఎండాకాలం దృశ్య ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, విలేజ్ హెల్త్ సెంటర్లలో ఓఆర్ఎస్ లు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉందని అన్నారు. అందులో ముఖ్యంగా గత సంవత్సరం మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు హై స్కూల్ సెక్షన్ లో కలిపిన వారిని తిరిగి ఎలిమెంటరీ సెక్షన్ లో కలపాలని జీవో నెంబర్ 117 వచ్చింది అని అన్నారు. అలాగే 60 మంది ఉన్నా పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా ఏర్పాటు చేసే విధానాన్ని అమలు చేస్తారు అని అన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాల ఏ.పీ.ఓ. శ్రీహరి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు కొత్తగా గ్రూప్ సభ్యులకు సంబంధించి జియో ట్యాగ్లను ఏర్పాటు చేయాలని కొత్త పద్ధతిని ప్రభుత్వం అమలు చేస్తుంది. గ్రూప్లో ఉన్న పదిమంది సభ్యులు సమావేశం జరిగే సమయం వారి యొక్క జియో ట్యాగ్ల ను వేస్తారు పదిమంది లేకపోతే ఆ గ్రూపును రద్దుచేయి వర్షం కూడా ఉంటుందని అన్నారు. విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యుత్ కొరత లేకుండా మండలంలో ఎండాకాలం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సమస్యలు వచ్చిన వెంటనే వాడిన పరిష్కరించి ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలవకుండా చూస్తున్నారు కానీ సమావేశంలో వివరించారు. అలాగే ఎస్సీ ఎస్టీ లకు మూడు లక్షల విలువ చేసే సోలార్ ఎనర్జీ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తూ ఉందని దీనికి సంబంధించిన ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.తహసిల్దార్ పుల్లారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ వారీగా భూములకు రీ సర్వే నిర్వహిస్తున్నామని టంగుటూరు పంచాయతీలో ప్రస్తుతం జరుగుతూ ఉంది, పంచాయతీ వారీగా భూములకు రీ సర్వే నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని వారికి అంటూ ప్రభుత్వం స్థలాలు కేటాయించినప్పటికీ వాటిని ఇళ్ల నిర్మాణం చేయడంలో విఫలమయ్యారని అన్నారు దీనిని పరిశీలించి అవసరం ఉన్న వారి కి ఇస్తే ఫలితం ఉంటుందని తాహసిల్దార్ కి సూచించారు. ప్రతి పంచాయతీలో ఇళ్ల స్థలాలు కేటాయించిన అందులో 50 శాతం మంది కూడా పూర్తిగా ఇండ్లను నిర్మించుకోలేదని దీనిపై దృష్టి సాధించి అర్హులైన ప్రజలు ఎవరైనా ఉంటే వారికి కేటాయించాలని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో రూపాయలు 1.80 లక్షల ఇవ్వడం జరుగుతుందని అందులోనూ ఎస్సీ, ఎస్టి లకు అదనంగా 50 వేలు, 75 వేలు రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది దీనిని సద్వినియోగం చేసుకొని ఇల్లు లేని పేదలు పిల్లలను నిర్మించుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీలు, సర్పంచులు, ఇన్చార్జి ఎస్ ఐ. మోహన్ కుమార్ గౌడ్ , మండల శాఖ అధికారులు, ఇంజనీర్లు, ఎంపీడీవో సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పాల్గొన్న మండల అధికారులు

# పీలేరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన నల్లారి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు అభివృద్ధికి నోచుకోని గత ఐదేళ్ల అంధకార ప్రభుత్వాన్ని పారద్రోలుతూ కూటమి ప్రభుత్వానికి అధికారంలోకి తీసుకొచ్చి నన్ను శాసన సభ్యులుగా గెలిపించారని, త్రాగునీరు, విద్యుత్ సబ్ స్టేషన్ లు, సి సి రోడ్లు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మౌలిక సదుపాయాలతో పాటు పీలేరు పట్టణంలో4 కోట్ల పది లక్షల రూపాయల వ్యయంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నాయకులు భూములు ఆక్రమించు కోవడం, అమ్ముకోవడం తప్ప చేసిందేమీ లేదని అభివృద్ధి శూన్యమని అన్నారు.పీలేరు పట్టణంలోని ఈద్గా ఆవరణలో 20 లక్షలతో సి సి రోడ్లు, ఎన్టీఆర్ కాలనీలో 40 లక్షలతో సిసి రోడ్లు, త్రాగునీటి బోరు వేయడం, గూడరేవుపల్లి గ్రామం పుట్టావాండ్లపల్లి దగ్గర 5,పవర్ ట్రాన్స్ఫార్మర్ 33 /11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి శ్రేణులు సంబంధిత అధికారులతో ప్రారంభించి శ్రీకారం చుట్టారు.కడప జిల్లా గండికోట నుండి 1800 కోట్లతో



పీలేరు నియోజకవర్గానికి త్రాగునీరు అందించడానికి గుర్రంకొండ లో సంపు ఏర్పాటు చేయడం జరిగిందని, టెండర్లు కూడా పూర్తి అయ్యాయని పీలేరు నియోజకవర్గంలోని 6 మండలాలకు త్వరలో త్రాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలు గర్వించేలా అభివృద్ధి పనులు చేపడతానని అవకాశమొస్తే అది ప్రజల కోసమే ఉపయోగిస్తానని నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికిమూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.పార్టీ కోసం కష్టపడిన వారందరికి ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదని అన్నారు.మదనపల్లి రోడ్డు మార్గంలోని ఈద్గా ఆవరణలో 20 లక్షలవ్యయం తో సిసి రోడ్లు వేసి పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండి నాకు సహాయ సహకారాలు అందించి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. పీలేరు పట్టణంలోనే కాదు నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు అందరికీ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని ఆయన అన్నారు. పలువురు ముస్లిం మత పెద్దలు, కూటమి శ్రేణులు ఆయనకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.పీలేరు పట్టణంలో ఈద్గాకు కాంపౌండ్ వాల్ కోసం మరిన్ని నిధులు వెచ్చించి పనులు పూర్తి చేపిస్తానని ఆయన ముస్లిం లందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విచ్చేసిన మహిళలకు ఏం సమస్యలున్న నా దృష్టికి తీసుకురావాలని సమస్యల కు పరిష్కార మార్గం చూపుతానని ఆయన హామీ ఇచ్చారు.రోడ్డుమీద తట్టడు మట్టి వేసేందుకు కూడా గతిలేక అంగలార్చిన జగన్ పాలన నుంచి రాష్ట్రం మొత్తం మీద పౌర సౌకర్యాల కల్పనలో కూటమి ప్రభుత్వం నమ్మకం కలిగించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సఫలీకృతుడయ్యారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే గాడి తప్పిన పాలనా రథాన్ని మళ్లీ పట్టాలెక్కించడంలో చంద్రబాబు నాయుడు ప్రతిభను మెచ్చుకునే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల పేరిట కూటమి ప్రభుత్వం బురిడీ

- అభివృద్ధిని అడ్డుకోవడమే సీఎం చంద్రబాబు ఎజెండా - ప్రజల హృదయాల్లో పెద్దిరెడ్డి కుటుంబానిది ప్రత్యేక స్థానం - మీడియా సమావేశం వైసిపి నాయకుల వ్యాఖ్యలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తున్న ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా కేవలం కక్ష్య సాధింపులకే పెద్దపీట వేస్తున్నారని,దీన్ని ప్రజలెవ్వరూ హర్షించరని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.సోమవారం మదనపల్లె పట్టణం,బసినికొండ వద్ద ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి కార్యాలయంలో తంబళ్లపల్లె నియోజకవర్గం,వైసీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైసిపి రాజంపేట అధికార ప్రతినిధి జయసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేదని,వసతి దీవెన,వాహన మిత్ర,సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా ప్రశ్నించిన వైకాపా నాయకులపై కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.గతంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అప్పాలనుకు శ్రీకారం చుట్టారన్నారు.అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు మరోసారి ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు.కురబలకోట ఎంపీపీ భూదేవి మాట్లాడుతూ ఏపీలో అభివృద్ధి పూర్తిగా తుడుచుపెట్టుకుపోయిందన్నారు.ఆర్థికంగా రెండో స్థానంలో ఉన్నామని పచ్చ మీడియా గొప్పగా కథలు అల్లుతోంది కానీ,వాస్తవానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కనిష్ట స్థాయికి పడిపోయిందన్నారు.ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రం నేరాల సంఖ్యలో మొదటి స్థానానికి చేరిందని ఎద్దేవా చేశారు.పిటియం మండల ఎంపీపీ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల ఓట్లతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి ముస్లింల ద్రోహిగా మిగిలిపోయాడన్నారు.రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లను ముస్లిం మైనార్టీలు క్షమించరని స్పష్టం చేశారు.నియోజకవర్గ బీసీ జిల్లా అధ్యక్షుడు సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో 50 శాతం బీసీలు ఉంటే కూటమి ప్రభుత్వం బీసీలను అణగదొక్కుతోందని,నేతన్న నేస్తం లేదని,మహిళలకు చేయూత ఇవ్వకుండా ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రతి ఇంట్లో సమస్యల సుడిగుండం ఉండేలా పాలన సాగుతోందన్నారు.ఇంత దరిద్రమైన పాలన గతంలో ఎప్పుడూ చూడలేదని వాపోయారు. పెద్దమండ్యం మండలం ఎంపీపీ పూర్ణిచంద్రిక రమేష్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని,ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ప్రతి మండలాన్ని సస్యశ్యామలం చేసేలా గండికోట నుంచి నీటిని విడుదల చేస్తూ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారన్నారు.అయితే వాటిని పూర్తిచేయాల్సిన కూటమి ప్రభుత్వం అడ్డుకొని ఈ ప్రాంతా అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రతిఇంటికితాగునీరు,సాగునీరు అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డికి చెందుతుందన్నారు.ఆ కుటుంబంపై కక్ష సాధింపులే ధ్యేయంగా,ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయకుండా కుటిల రాజకీయాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపి రాష్ట్ర మహిళ కార్యదర్శి బీరంగి రేవతి మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారే తప్ప అభివృద్ధి పక్కదారి పడుతుందన్నారు.ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ,దౌర్జన్యాలు ,భయాందోళనలను గురి చేస్తున్నారని వాపోయారు. కూటమి నాయకులు ఇప్పటికైనా కళ్లుతెరిచి ఎన్నికల హామీలైన సూపర్ శిక్ష పథకాలను అమలు చేయాలని,లేదంటేప్రజలుఛీత్కారాలకుగురికాక తప్పదన్నారు. త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజల హృదయాల్లో పెద్దిరెడ్డి కుటుంబానికిప్రత్యేకస్థానమన్నారు.ప్రజలనుతమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి,దండాల రవిచంద్రా రెడ్డి,మదనపల్లె వైయస్సార్ యూత్ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి,కిశోర్ కుమార్ రెడ్డి,రెడ్డి శేఖర్ నాయుడు, దేవిరెడ్డి పద్మజారెడ్డి, రెడ్డెప్ప రెడ్డి,సగినాల కేశవ,విశ్వనాథ రెడ్డి,పెద్దపాలెం శంకర,విశ్వనాథ్,తంబళ్లపల్లె నియోజకవర్గం వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి యువ నాయకులు శశి కుమార్ రెడ్డి ఆకస్మిక మృతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజుపురం గ్రామానికి చెందిన బత్తిన శశి కుమార్ రెడ్డి గత రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు .ఆయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్రెడ్డికిఅత్యంత ఆప్తమిత్రులు ఇటీవల అనారోగ్య రీత్యా తిరుపతిలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం ఉండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. శశి కుమార్ రెడ్డి వైసీపీ పార్టీలో చురుకైన నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగారు. ఆయన మృతి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు యలగచర్ల శివప్రసాద్ రెడ్డి,సర్పంచి బుడిగి శివయ్య,ఆనాల కవితా చంగల్ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, నాయని హరికృష్ణ రెడ్డి, దొమ్మ రాజు సుబ్రహ్మణ్యం రాజు, ఎంపీటీసీ నూ కా మహేశ్వర్రెడ్డి,కొప్పల శంకరయ్య, మైనారిటీ నాయకులుఅన్వర్భాష,కరీముల్లా, రవూఫ్, వైసిపికి చెందిన ప్రముఖులు బత్తిన శశి కుమార్ రెడ్డి పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సదుం మండలం,కలకటవారిపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అనధికారికంగా తొలగించిన తాహసిల్దార్ హుస్సేన్ఎస్ఐ షేక్షావలిలపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యమలా సుదర్శన్ మాట్లాడుతూ కలకటవారిపల్లెలో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని కూరపర్తి అనే వ్యక్తి పెత్తందారులకు తొత్తుగా వ్యవహరించి, కుట్రతో అధికారులచే విగ్రహాన్ని తొలగించడం బాధాకరమన్నారు. అనధికారకంగా విగ్రహాన్ని తొలగించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ,లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమల చంద్రయ్య, గుండా మనోహర్,మల్లెల మోహన్,వీరనాల మాణిక్యం,లక్ష్మీపతి, మోహన్, అప్పయ్య, గురుమూర్తి, భాస్కర్, గంగరాజు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

- ఆ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు కితాబు





**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మదనపల్లి నియోజకవర్గం,సిటీఎం పంచాయతీ, కొత్త కూరా కులపల్లెలో ఆలయ కమిటీ సభ్యులు,జనసేన కార్యకర్తలు జనసైనికులు ఆహ్వానం మేరకు శ్రీకోదండ రామ స్వామి ఆలయం నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు హాజరయ్యారు. ఇందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆ గ్రామ ప్రజల సమక్షంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్,రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టారు.ఈసందర్భంగాశ్రీరామరామాంజనేయులు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి మంత్రి నాదెండ్ల మనోహర్ అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు.2024లో పార్టీ 100 శాతం ఫలితం సాధించడం వెనక ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. భగవంతుడి ఆశీస్సులతో ఆయన ఆరోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజలకు మరింత సేవలు అందించాలని,మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి టౌన్ ప్రెసిడెంట్నాయునిజగదీష్,కొత్తకూరాకులపల్లికూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

- ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినులు ఇంటర్మీడియట్ నందు చేరడానికి అర్హులన్నారు.బ్రిడ్జి కోర్స్ ఇంగ్లీషు, తెలుగు, మ్యాథ్స్ ఫిజిక్స్,సివిక్స్,కామర్స్,ఎకనామిక్స్ వంటి సబ్జెక్టులో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏప్రిల్ 7వ తారీకు నుండి 23వ తారీఖు వరకు బోధన చేయబడుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజనపథకాన్ని,ఉచిత పాఠ్యపుస్తకాలు నోటుపుస్తకాలు అంద ేజేస్తామన్నారు.తల్లిదండ్రులు ప్రైవేటు వారి ప్రకటనలకు మోసపోక ప్రభుత్వ నామినల్ ఫీజులతో ప్రభుత్వ కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. అన్ని సబ్జెక్టులో నిపుణులైన అనుభవం కలిగిన అధ్యాపకులు మదన పల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో పని చేస్తున్నారని, గత ఏడాది తమ కళాశాల విద్యార్థిని 979 మార్కులు సాధించి,జిల్లా స్థాయిలో ప్రభుత్వ కళాశాలలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కళాశాలలో ఎంపీసీ,బైపిసి,సిఇసి,హెచ్ఇసిసి,ఇంగ్లీష్ మీడియంలో హెచ్ఈసీ ఉర్దూ మీడియంలో గ్రూపులుఅందుబాటులోఉన్నాయన్నారు.ఈ ఏడాది కొత్తగా ఎం బైపీసీ కోర్స్ ప్రవే శపెట్టడం జరిగిందని ఒకేషనల్ విభాగంలో అకౌంట్ అండ్ టాక్సేషన్,నర్సింగ్, సెరి కల్చర్, గార్మెంట్ టెక్నాలజీ టైలరింగ్ సివిల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నవని,అందులో ప్రవేశించి కోర్సులు పూర్తిచేసి పాలిటెక్నిక్ ఇం జనీరింగ్డిగ్రీకోర్సులలోచేరడానికి అవకా శాలుగలవన్నారు.కావునవిద్యార్థుల తల్లిదం డ్రులు కళాశాలపనివేళల్లో ప్రిన్సిపాల్అధ్యాపకుల ను సంప్రదించిప్రవేశాలు పొందవచ్చునన్నారు.

# కురవపల్లిలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : శ్రీరామచంద్రుని ఆరాధించని జీవుడు లేరు,శ్రీరాముడు కనిపించని రాజ్యం లేదు,సకల ప్రాణ కోటికి రామాయణ చరిత్ర ఆదర్శమని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.రామసముద్రం మండలం,కేసి పల్లి పంచాయతీ,కురవపల్లిలో రామసముద్రం వైస్ ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలకు మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు నిస్సార్ అహమ్మదుకు ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగాపూలమాల,దుశ్శాలువతో సన్మానించారు.సీతారాముల ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.పూజ కార్యక్రమాల అనంతరం తీర్ధ ప్రసాదాలుస్వీకరించారు.ఈసందర్భంగా నిస్సార్అహమ్మద్ మాట్లాడుతూరామతత్వంగొప్పదని,శ్రీరామచంద్రునిఆరాధించని జీవుడు లేరు, శ్రీరాముడుకనిపించని రాజ్యంలేదు, సకలప్రాణకోటికి రామాయణ చరిత్రఆదర్శమనికొనియాడారు.ప్రపంచ మానవాళి జీవన విధా నాన్ని ఆనాడే గొప్పగా సూచించారని,వారి బాటలో నడవడం ప్రతి ఒక్కరూ అలవరుచుకొవాలని సూచించారు. నిస్సార్ అహమ్మదుతో పాటురామసముద్రంమండలఅధ్యక్షుడుకేశవరెడ్డి,ఈశ్వర్నాయక్,చరణ్పెద్ద సంఖ్యలోవైయస్సార్కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# క్షేమంగా ఇంటికి చేరిన వేల్పుల వెంకటేష్

– తోడుగా వెళ్లిన జునైద్ అక్బరీ,టిడిపి నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో వారం రోజులుక్రితంఆత్మహత్యాయత్నానికిప్రయత్నించిన ఐటిడిపి రాజంపేట పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ మీనాక్షి ఆసుపత్రిలోచికిత్సతీసుకున్నఅనంతరంసంపూర్ణఆరోగ్యంతో సోమవారం ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ,టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,టిడిపి నాయిబ్రాహ్మణసాధికారసమితిసభ్యులుప్రభాకర్, జి.వి.నాయుడు,రెడ్డి రాయల్ ఆసుపత్రి వద్దకు చేరుకొని వైద్యులతో మాట్లాడారు. అనంతరం వేల్పుల వెంకటేష్ కు తోడుగా వారి ఇంటి వద్దకు చేరు కున్నారు.ఈ సందర్భంగాజునైద్అక్బరీ మాట్లాడుతూ ఆ భగవం తుడు ఆశీస్సులతో వెంకటేష్ ప్రాణాపాయం నుండి బయటపడడం సంతోషకరమన్నారు.వేల్పుల వెంకటేష్ కు మద్దతుగా నిలిచిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు మెరుగైన వైద్యం అందించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులోఎటువంటితొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని వేల్పుల వెంకటేష్ కుటుంబానికి భరోసా కల్పించారు.

# వాహనంతో పాటు 8 ఎర్రచందన దుంగలు స్వాధీనం



**పీలేరు మేజర్ న్యూస్** : శేషాచలం అడవుల నుండి తమిళనాడుకు అక్రమంగా రవాణా చేస్తున్న ఎర్రచందన దొంగలతో సహా వాహనాన్ని పట్టుకున్నామని స్థానిక ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ గురు ప్రసాద్ సోమవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి రహస్య సమాచార మేరకు ఆరవ తేదీ చిత్తూరు జిల్లా సోమల మండలం కందూరు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపీ 29ఎ 8365 గల నెంబరు వాహనం అటువైపుగా వేగంగా దూసుకు రావడంతో ఫారెస్ట్ అధికారులు వాహనాన్ని ఆపే ప్రయత్నం చేయగా వాహనాన్ని ఆపకుండా వేగంగా దూసుకు వెళ్ళాడు వాహనాన్ని వెంబడించగా చౌడేపల్లి సమీపంలోని ఎర్ర నాగులపల్లి వద్ద వానాన్ని వదిలి వెళ్లే ప్రయత్నంలో చింతామణి కు చెందిన సయ్యద్ అఖిల్ తో పాటు మరొకరిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకొని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 8 ఎర్రచందన దుంగలు ఉన్నాయని వీటి బరువు 25 0 కిలోలు ఉన్నాయని మొత్తం విలువ సుమారు 12 లక్షల రూపాయలు ఉంటుందని గురు ప్రభాకర్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు పంపామని, ఈ దాడిలో ఎఫ్ ఆర్ ఓ చంద్రశేఖర్, ఎఫ్ బి ఓ ప్రతాప్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ చోరీ

– రంగంలోకి దిగిన పోలీసులు,క్లూస్ టీం



సంఘటన స్థలానికి పరిశీలిస్తున్న క్లూస్ టీం పోలీసుల

**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** బి.కొత్తకోట పట్టణంలో భారీ చోరీ సంఘటన కలకలం రేపుతోంది.పోలీసుల కథనం మేరకు వివరాలు సంత బజారులో వీధిలో కాపురముంటున్న ఓ.కిరణ్ కుమార్ అనే ఉపాధ్యాయుడి ఇంట్లో అర్ధరాత్రి తలుపుల బద్దలు కొట్టి బంగారు,వెండి ఆభరణాలు నగదును దుండగులు దోచుకెళ్లారు. సుమారు 7 కిలోల వెండి,160 గ్రాముల బంగారు,20వేల నగదుతో పాటు విలువైన ఇంటి పత్రాలను దోచుకెళ్లినట్లు బాధితుడు కిరణ్ కుమార్ ఆరోపించారు.అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో పదవ తరగతి పరీక్ష పత్రాలను దిద్దడానికి భార్యాభర్తలు వెళ్లారు.ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటిలోని విలువైన వస్తువులు దోచుకుని వెళ్లారు.ఉదయం ఇరుగుపొరుగు వారుసమాచారంఅందించడంతో హుటాహుటిన తమ ఇంటి వద్దకు చేరుకొని ఇంటిలోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడం చూసి పోలీసులకు బాధితులు సమాచారం ఇవ్వగా,సంఘటన స్థలానికి క్లూస్ టీం, పోలీసు సిబ్బంది చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు.ఇటీవల దొంగల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



బాధితుడు కిరణ్ కుమార్

# మూగజీవాల సేవలో నిమగ్నమైన హెల్పింగ్ మైండ్స్

– వానరులకు ఆహారం,నీటి సదుపాయం కల్పించిన సంస్థ బృందం

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** హెల్పింగ్ మైండ్స్ 12వ వార్షికోత్సవంలో భాగంగా మదనపల్లి – కర్ణాటక అటవీ సరిహద్దుల్లో ఉన్న వానరులకు ఆహారం,నీటి సదుపాయం కల్పించిన హెల్పింగ్ మైండ్స్ బృందం.ప్రతి సంవత్సరం వేసవికాలంలో మూగజీవాలకు నీటి,ఆహారం సదుపాయం హెల్పింగ్ మైండ్స్ బృందం కల్పిస్తోంది.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు పెరుగుతు న్నాయి. అడవులల్లో వన్యప్రాణాలు నీటి కోసం తల్లడిల్లుతున్నాయి.అరణ్యంలో ఎండల తీవ్రత పెరగడంతో మూగజీవాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. ఎండలు తీవ్రం కావడంతో గుక్కెడు నీటి కోసం అవి మైళ్ల దూరం ప్రయాణం చేస్తున్నాయి.గొంతులోకి ఒక్క చుక్కనీరు కూడా దొరక్క వన్యప్రాణులు, పక్షులు గిలగిలా కొట్టుకుంటూ చనిపోతూ ఉంటాయి.త్రాగేందుకు నీరు లేక,ఆహారం దొరక్క మూగజీవాలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాయని వాటికి నీటి, ఆహారసదుపాయంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అర్షియా,కిరణ్, సికిందర్, చైతు, చరణ్,రాబియా అంజూమ్ పాల్గొన్నారు.





# మిట్స్ లో ఔరా -2025 జాతీయస్థాయి సాంకేతిక సింపోజియం

**కురబలకోట,మేజర్ న్యూస్** : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు సోమవారం ఔరా -2025 జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంను నిర్వహించడం పట్ల గర్వంగా ఉందని మిట్స్ యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని సిమెన్స్లో డేటా ప్రొఫెషనల్ మరియు రీసెర్చ్ ఇంజనీర్ అయిన అరుణ్ పాండియన్ ఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనగానే అదేదో సాఫ్ట్వేర్ ఇంజినీర్ల భాష అని,ప్రతి ఒక్కరు తెల్లారి లేచిందగ్గర్నుంచీ రాత్రి పడుకునేదాకా అడుగడుగునా అది మన వెన్నంటే ఉంటోందనే విషయాన్నీ గ్రహించాలన్నారు.కృత్రిమ మేధని అదనంగా చేర్చితే దాని విలువ ఏకంగా రెట్టింపు అవుతోంది.అందుకే విద్య నుంచి వైద్యం వరకూ, వ్యాపారం నుంచి వ్యవసాయం వరకూ ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రమేయం లేని రంగం లేదంటే అతిశయోక్తి కాదన్నారు.విద్యార్థులు నూతన పరిశోధనలు చేయాలన్నారు.డేటా అనలిటిక్స్,మెషిన్ లెర్నింగ్ ఏ.ఐ - ఆధారిత పరిశోధనలలో వారి అనుభ వాన్ని విద్యార్థులతో పంచుకున్నారు.వాస్తవ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు దాని అనువర్తనాల గురించి విలువైన అంతర్దృష్టులను అందించారు. దేశవ్యాప్తంగా ఉన్న వర్ధమాన సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతిక ఆవిష్కరణ,సహకార అభ్యాసం ఆలోచనల మార్పిడిని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ వెల్లడించారు.ఈ సింపోజియంలో విస్తృత శ్రేణి సాంకేతిక సెషన్లు,పేపర్ప్రెజెంటేషన్లు,ప్రాజెక్ట్ఎక్స్పోలు పాల్గొనే వారిలో సృజనాత్మకత ఆవిష్కరణలను ప్రేరేపించడానికి రూపొందించబడిన ఆకర్షణీయమైన పోటీలను ఇందులో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ చొక్కనాధన్,కో-ఆర్డినేటర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.





# రైతులకు విడతలవారీగా నష్టపరిహారం అందిస్తాం

తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** కురబలకోట మండలం ముదివేడు రిజర్వాయర్ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని నేరుగా వారి అకౌంట్లోకి మొదటి విడతగా జమ చేసిన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం. గత ప్రభుత్వం లో ముదివేడు రిజర్వాయర్ ప్రాజెక్టు రైతులకు నష్టపరిహారం చెల్లించకుండానే రిజర్వాయర్ కోసం 125 కోట్లు మంజూరు కాగా దానిలో నష్టపరి హారం కింద ఏ ఒక్క రూపాయి కూడా రైతులకు ఇవ్వకుండా అప్పటి కంపెనీ వారు ప్రాజెక్టు కోసమే ఖర్చు చేసినట్టు చూపించి దోచు కోవడం జరిగింది.2024 ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రచారానికి విచ్చేసిన సమయంలో భూములు కోల్పోయిన నష్టపరిహారం అర్జీని అందజేశారు. రవాణా శాఖ మరియు యువ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ బీసీ జనార్దన్ రెడ్డి మరియు తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి చొరవతో నష్టపోయిన రైతు సోదరులు అర్జీలను రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుకు అందజేయగా సరిగ్గా కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కాకముందే ముదివేడు రిజర్వాయర్ రైతు సోదరులకు నష్టపరిహారంగా మొదటి విడత నారా చంద్రబాబు నాయుడు 25 మంది రైతులకు అక్షరాల మొదటి విడతగా కోటి 66 లక్షల రైతుల ఖాతాల్లోకి కూటమి ప్రభుత్వం జమ చేశారు.విడతల వారీగా నష్టపరిహారాన్ని మొత్తం కూటమి ప్రభుత్వం రైతు సోదరులకు వారి ఖాతాల్లో జమ చేస్తుందని రైతు సోదరులు ఎటువంటి ఆందోళనకు గురిచందవలసిన అవసరం లేదని రైతులకు ఎప్పటికీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్రానికి రైతే రాజు అని నారా చంద్రబాబు నాయుడు అదే సిద్ధాంతాన్ని నమ్మి రైతులకు అండగా ఎప్పటికీ నిలుస్తారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి రైతుల తరపున దాసరిపల్లి జయచంద్ర రెడ్డి నియోజకవర్గ కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, నాయకులు వై జి సురేంద్ర, శంకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం బురకాయల కోటకు చెందిన వక్కుల మునీశ్వరి అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు ములకలచెరువు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుండి తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కి వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి అందజేసుకున్నారు. వినతి పత్రం పెట్టుకున్న మహేశ్వరికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.3,85,981 సహాయ నిధిని చెక్కు మరియు తంబళ్లపల్లి మండలం రెడ్డికోట పంచాయతీకి చెందిన కోసువారి బాలకృష్ణారెడ్డి అనారోగ్యానికి గురవడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2,08,745 సహాయ నిధిని చెక్కును కోసువారి బాలకృష్ణారెడ్డికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పాలిట మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి పెద్దకొడుకులా ఉండి ఇచ్చిన మాట ప్రకారం అందరికీ సహాయం చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చిట్వేలి ఉపాధి హామీ ఏపీఓగా నాగరాజు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సాధారణ బదిలీలో భాగంగా చిట్వేలికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోగా నాగరాజు నియమితులయ్యారు ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ప్రజలు కూలీలు పాల్గొని వారు వినియోగించు కోవాలని ఆయన కోరారు అలాగే హార్టికల్చర్ గడ్డి పెంపకము లాంటి పథకాలు రైతులు ఉపయోగించుకోవచ్చు అని ఆయన తెలియజేశారు అలాగే ఉపాధి హామీ కార్డు హోల్డర్లు అందరికీ పని కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు వేసవిలో ముందు జాగ్రత్తగా చర్యలు క్షేత్ర సహాయకులు తీసుకోవాలని ఎక్కడ కూడా సమస్యలేని విధంగా ప్రయత్నం చేయాలని ముఖ్యంగా అందరికీ పని కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు అలాగే వేసవికాలంలో మండలానికి 50 తొట్టెలుపైనమంజూరయ్యాయనిక్చితంగా 15 రోజుల లోపలనే వాటిని పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేసుకున్నామని అన్నారు ఇంకుడు గుంతలు కూడా మంజూరైనవిత్వరితగతినపూర్తిచేసేవిధంగాచర్యలుచేపట్టాలన్నిక్షేత్ర సహాయకు లను కోరారు మొత్తం మీద గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు ఉపయోగించుకొని వారి జీవనోపాధిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**కలికిరి మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కలికిరి మేజర్ పంచాయతీ పరిధిలోని అండే కురవపల్లి, సాయిబాబా గుడి సమీపంలో, టీబి రోడ్ పోలీస్ లైన్ వీధి, సత్యపురం లో 73 లక్షల 83 వేల తో నిర్మించిన 11 సిసి రోడ్లను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని ఆయన అడుగుజాడల్లోనే ప్రతి నాయకుడు, కార్యకర్త నడిచి మన నియోజకవర్గ అభివృద్ధి చేసుకోవడంలో అందరూ పాలుపంచు కోవాలని అన్నారు.పిఆర్ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, పిఆర్‌డి ఈ మధుసూదన్ , ఎంపీడీవో భానుమూర్తి రావు, పంచాయతీ ఈవోజీ అశోక్, పిఆర్ ఏ ఈ ఇన్చార్జి కెఐబిద్‌హుస్సేన్,మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, నాయకులు యోగేష్ రెడ్డి సనావుల్లా, వెంకటరమణారెడ్డి, సహదేవరెడ్డి, ఆశా వర్కర్లు, ఎమ్మార్వో, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## శ్రీనిధి రుణాలు సకాలంలో చెల్లించండి

ఏపీఎం గంగాధర్

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో మహిళా సంఘ సభ్యులు శ్రీనిధి నిధులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతిలు సూచించారు. సోమవారం మండలంలోని జుంజురపెంట పంచాయతీలో శ్రీనిధి నిధుల వినియోగంపై మహిళా సంఘాలతో వారు సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మహిళా సంఘాలకు విరివిగా బ్యాంకు రుణాలు తోపాటు శ్రీనిధి నిధులు రుణంగా పొందిన సభ్యులు సకాలంలో చెల్లించాలని సూచించారు. నిధులు దుర్వి నియోగం జరిగితే భవిష్యత్తులో రుణాలు పొందాల్సిన వారికి అవకాశం ఉండదని సూచించారు. ప్రతి మహిళా సభ్యురాలు దృష్టిలో ఉంచుకొని వెలుగు ద్వారా పొందిన రుణాలు సకాలంలో చెల్లిస్తే భవిష్యత్తులో మరింత రుణం పొంది ఆర్థిక అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సిసి కత్తి నరసింహులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఓవర్ టేక్ చేయ బోయి కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట - నందలూరు మార్గ మధ్యంలో ఉన్న రామాపురం చెక్ పోస్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. బైక్ పై వెళు తున్నవ్యక్తిముందువైపువెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కారునుఢీకొనడంతోఈప్రమాదం జరిగినట్లు సమాచారం. గాయపడ్డ వ్యక్తి నందలూరు కు చెందిన వ్యక్తి అని స్థానికులు తెలిపారు గాయపడిన వ్యక్తిని మెరుగైన మద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పేకాట స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి..

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో అసాంఘిక కార్యక్రమాలు చేసిన ప్రోత్సహించిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్సై లోకేష్ రెడ్డి హెచ్చరిం చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం అన్నగారిపల్లి పంచాయతీ చింతలరేవు పల్లి సమీపంలోని తిరగరాళ్లగుట్ట లో జరుగుతున్న పేకాట స్థావరంపై దాడి చేసి ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 15,860 సొమ్ముతో పాటు 10 మోటార్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇంకా ఎనిమిది మంది పేకాటరాయుళ్లు పారిపోయి నట్లు తెలిపారు. ఐదు మంది పై కేసు నమోదుచేసికోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు. మండలంలోఎక్కడైనాపేకాట, కోడిపందాలు, నాటు సారా తయారీ, కర్ణాటక అక్రమ మద్యం,ఇతర అసాంఘిక కార్యక్రమాలపై నిఘాపెంచామనిఎక్కడైనాఅసాంఘిక కార్యక్ర మాలుజరిగినట్లు తెలిస్తేఉపేక్షం చేదిలేద ని ఘాటుగాహెచ్చరించారు.మండలంలోని మ హిళాపోలీసులు,ప్రజలు తమకు సహ కరించి మండలం ప్రశాంత వాతావరణంలో ఉండ టానికితము వంతు సహకరించాలన్నారు.



## చిప్పిలిలో కన్నుల పండుగలా శ్రీరామనవమి వేడుకలు

- హాజరైన టిడిపి నాయకులు నాగూర్ వలి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** టిడిపి యువ నాయకులు బీరం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో చిప్పిలిలో కన్నుల పండుగలా శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగలా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),గిరీష్ కుమార్,ప్రవీణ్ రాయల్ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగూర్ వల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో శ్రీరా మనవమి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయని,హిందూ, ముస్లిం సోదరులు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని మతసామరస్యానికి ప్రతీకగా నిలి చార న్నారు. పార్టీ కార్యక్రమాలతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంలో బీదం గురునాథ్ యాదవ్ ముందుంటారని కొనియాడారు. ఆ శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలతో పంటలు సమృద్ధిగా పండి ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకు న్నారు. ఇందులోభాగంగా భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు,చిప్పిలిప్రజలు పాల్గొన్నారు.

## పనులను తనిఖీ చేసిన డిపిఓ రాజ్యలక్ష్మి

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట సీతారాముల బ్రహ్మోత్సవాలు పురస్కరిం చుకొని మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పారిశుద్ధాన్ని ప్లాస్టిక్ వంటి పదార్థాలు తొలగింపు పనులను భాకరాపేట, బొగ్గడి వారి పల్లి, కనుములోపల్లి గ్రామాల్లో జరుగుతున్న పనులనుజిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి సోమవారం పనులను ఆకస్మిక తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సోమవారం డిపిఓ బాకరాపేటలో మాట్లా డుతూ ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సం దర్భంగా కడప చెన్నై జాతీయ రహదారి జేఎంజే కాలేజీ సమీపం నుండి ఒంటిమిట్ట గ్రామం వరకు రహదారి ఇరువైపుల ఉన్న అపరిశుభ్రత ప్రాంతాలను బ్రహ్మోత్సవాలు దృష్టిలో పెట్టుకొని గత మూడు రోజులుగా పనులు కొనసాగుతున్నాయని పనులలో జాప్యం చేస్తే చర్యలు తప్పవని పనులు రెండు రోజులలోపు పూర్తి చేయాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ విజయ భాస్కర్, మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ పంచాయతీ సెక్రటరీలు రాజేష్, శివయ్య, రిహాన్, పాల్గొన్నారు



## బత్తిన శశి కుమార్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు: ఈరోజు ఉదయం రాఘవ రాజు పురం ఎస్వీనగర్ నందు ఆకస్మాత్తుగా మరణించిన వైయస్సార్సీపి యువ నాయకులు (కాంట్రాక్టర్)బత్తిన శశి కుమార్ రెడ్డి పార్థివ దేహానికి పూల మూలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లివైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి%ఁ% నియోజకవర్గ ఇన్చార్జ్%ఁ% మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, రాయలసీమ జోనల్ బూత్ కమిటీ మెంబెర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, ప్రతాప్ రెడ్డి, సర్పంచులు, బుడుగు శివయ్య, హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## [illegible]

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని,పీటీఎం రోడ్,కట్టెల మిషన్ పక్కన గల ఖాళీ ప్రదేశంలో బి.కొత్తకోట పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా లోపల బయట జూదమును డబ్బులు అందంగా పెట్టి ఆడుతున్నారు. పక్కాగా అందిన సమాచారం మేరకు ఏఎస్ఐ భాస్కర్ నాయక్,సిబ్బంది అక్కడికి చేరుకొని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 32,500 సీజ్ చేశారు. జూమాడడం,నాటుసారా తయారీ,విక్రయం చట్టరీత్యా నేరమని, ప్రజలుఅసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## నోడల్ నర్సరీ ఏర్పాటుకు విత్తనాల సేకరణ

సిద్దవటం రేంజర్ కళావతి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** నోడల్ నర్సరీ ఏర్పాటుకు కోసం సిద్దవటం రేంజ్ గొల్లపల్లె బీటులో అటవీ ప్రాంతంలో విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించామని సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ మార్చి 21వ తేదీన అంతర్జాతీయ అటవీశాఖ దినోత్సవం సందర్భంగా కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ కడప నేటివ్ ఫారెస్టు రీస్టోరేషన్ ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. అందులోబాగంగాడిఎఫ్ఓఆదేశాల మేరకు నోడల్ నర్సరీని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో సిద్దవటం రేంజ్లోని స్థానిక అటవీ జాతి మొక్క అయిన రేలా, కొండపల్లె బొమ్మలకు ఉపయోగించే తెల్లపోలికి, ఎర్ర చందనం, వెలమ, ముష్టి, కరక్కాయలు, ఆరె, సార, అడవి తమ్మ, ఒడిసే,కుంకుడు కాయలు, నీరుద్ది, మునుకుడు, మారెడు, ఎర్రబిక్కి, దిరిసెనం, సంద్ర, నులితడ, గొటిక వంటి చెట్లకు సంబంధించి విత్తనాలను సేకరిస్తున్నామన్నారు. వీటి విత్తనాలతో నర్సరీ ఏర్పాటు చేసిమొక్కలతోఫారెస్టులోపచ్చదనాన్నిపెంచడానికి ఉపయోగిస్తా మన్నారు. అలాగేప్రజలకుకూడాపంపిణీచేస్తామనిరేంజర్ పేర్కొ న్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఓబులేస్, ఎఫ్.బి.ఓ లు విశ్వనాథ్, పెంచల్ రెడ్డి, ఏబిఓ హైమావతి మరికొందరు సిబ్బంది పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లుపై ప్రాపగండ చేస్తున్న వైకాపా

- ప్రజాప్రయోజనాలే సీఎం చంద్రబాబు నినాదం
- ముస్లింలకు తీవ్రద్రోహం చేసిన మాజీ సీఎం జగన్
- టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజా ప్రయోజనాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నినాదమని,వక్ఫ్ సవరణ బిల్లుపై విషయంలో వైకాపా అనవర ప్రాపగండ చేస్తోందని తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె పట్టణం దేవతా నగర్ నందు సోమవారం రాజంపేట పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షుడికి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు జునైద్ అక్బరీ,రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్.ఏ.మస్తాన్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ,మైనారిటీ నాయకు లు మహబూబ్ ఖాన్,పఠాన్ ఖాదర్ ఖాన్, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి,దాదు,గౌస్ ఆజం, బావాజాన్,అయూబ్ ఖాన్,సాజీద్ తదితరు లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చాలా స్పష్టంగా ఉన్నా రన్నారు. ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బ తినకుండా బిల్లులో మార్పులు చేర్పులు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ని ఒప్పించారన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు తీరని







ద్రోహం చేశారన్నారు. ముఖ్యంగా ముస్లింలపై అనేక దాడులు జరిగాయని,ఎంతోమంది ప్రజలకు గురయ్యారని అప్పుడు నోరుమె దపని జగన్,ఇప్పుడు స్పందించడం సిగ్గుగా ఉందన్నారు. అప్పట్లో సీఏఏ,ఎన్ఆర్సీ,తలాక్ ఎటువంటి షరతులు లేకుండా ఆమోదం తెలిపి ముస్లింలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లింలకు ఎటువంటి నష్టం ఉండదని,దీనిపై అపోహలు విడనాడాల న్నారు. అనంతరం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎస్.ఏ.మస్తాన్ మాట్లాడుతూ ముస్లిం లకు అండగా నిలుస్తున్న ఏకైక పార్టీ తెలుగు దేశమన్నారు. ప్రస్తుతం కూటమిలో భాగస్వా మిగా ఉన్నప్పటికీ ముస్లిం ప్రయోజనాలకు భంగం కలిగించకుండా చూస్తున్నా మన్నారు. ఇక మదనపల్లి పట్టణంలో వక్ఫ్ ఆస్తులను కాపాడడానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. వైకాపా హయాంలో అప్పటి శాసనమండలి చైర్మన్ జకీరా ఖానం నాలుగు ఎకరాలు తన అల్లుడు పేరు మీద లీజుకి ఇస్తే,తాము వ్యతిరేకించి కాపాడుకోవడం జరిగిందన్నారు. అప్పుడు అంత జరుగుతున్నా ఆ పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు కళ్లులేని కబోదుల్లా ఉండిపోయారన్నారు. భవిష్యత్తులో ముస్లిం ప్రయోజనాలను కాపాడుతామని,ఇందులో ఎటువంటి సందేహము లేదని ఆయన స్పష్టం చేశారు. ఇకనైనా వైకాపా నాయకులు ముస్లిం మైనార్టీలను తప్పుదోవ పట్టించే విధానాలను మానుకోవాలని,లేదంటే ముస్లింల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.